WANTED REPORTERS

నవతరం
తెలుగు దినపత్రిక

జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.

వివరాలకు : 9618907705
navataramteugudaily@gmail.com



# నవతరం

హైదరాబాద్ | గురువారం, మే 28, 2026 | సంపుటి:13 | సంచిక :6 | పేజీలు:4 | వెల:5


**“నవమాసాలు మోసి, రెక్కల ముక్కలు చేసుకొని పెంచి పెద్ద చేసిన కన్నతల్లి పక్షవాతంతో మంచాన పడితే.. కనీసం హాస్పిటల్‌కు వచ్చి చూడటానికి కూడా ఆ కొడుకులకు మనసు రాలేదు. పోనీ చివరి రోజుల్లోనైనా ఆదరిస్తారేమోనని ఆశపడిన ఆ ముసలి తండ్రిని ఇళ్లలో నుండి బయటకు నెట్టేశారు. అంతటితో ఆగక, తల్లి పేరిట ఉన్న భూమిని కాజేయడమే కాకుండా, కన్నతండ్రిని కత్తులతో పొడిచి చంపేస్తామని, కరెంట్ వైర్లు వేసి లేపేస్తామని సొంత కొడుకులు, మనుమళ్లే బెదిరింపులకు దిగుతున్న అమానుష ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలంలో వెలుగుచూసింది.”**

## కన్నవారినే కాదన్నారు



# ఆస్తి కోసం ప్రాణాలకే ఎసరుపెట్టారు

### వృద్ధాప్యంలో తల్లిదండ్రుల రక్షణకు చట్టాలున్నా మారని కొడుకుల తీరు

### ఆస్తి పంచినా అగచాట్లు తప్పని వృత్తిడి దయనీయస్థితి

### కొడుకులు, మనుమలపై పోలీసు స్టేషన్లో వృద్ధుడి ఫిర్యాదు

### బాధ్యత మరచిన కన్న బిడ్డలపై చట్టపరమైన చర్యలకు డిమాండ్

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో వృద్ధుడి దయనీయ స్థితి



**నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

నారాయణపురం గ్రామానికి చెందిన జక్కుల అర్జున్ (69), సన్నాఫ్ లక్ష్మయ్యకు ముగ్గురు కొడుకులు -- జగదీష్ (50), నాగేశ్వరరావు (48), రాంబాబు (46). అర్జున్ భార్య నాగమణి గత ఐదు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ, రెండు నెలల క్రితం మరణించింది. ఆమె అనారోగ్యంతో ఉన్న సమయంలో పెద్ద కొడుకు జగదీష్, రెండో కొడుకు నాగేశ్వరరావుల వద్దకు ఆ వృద్ధ దంపతులు ఆశ్రయం కోసం వెళ్లగా.. కేవలం ఒక నెల రోజులు మాత్రమే ఉంచుకొని, ఆ తర్వాత వారిద్దరినీ దారుణంగా ఇంటి నుండి బయటకు నెట్టివేశారు. దీంతో వారు ఊరి చివర ఉన్న తమ పాత ఇళ్లకు చేరి దీనంగా కాలం గడిపారు. భార్య అంత్యక్రియల నిమిత్తం కూడా కొడుకులు ఒక్క రూపాయి ఇవ్వలేదని తండ్రి కన్నీరుమున్నీరయ్యాడు.

**ఆస్తి లాక్కున్నారు.. తండ్రిని తోటలోకి రానివ్వరు:**

అనుపాక గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 257లో నాగమణి పేరిట 4 ఎకరాల 25 గుంటల పామాయిల్ తోట (పట్టా దార్ల పాస్ బుక్ నెం: టి 20740121565) ఉంది. ఆమె బ్రతికి ఉండగానే కొడుకులు ముగ్గురికీ తలా కొంత భూమిని సమానంగా పంచారు. అయితే, రెండో కుమారుడైన జక్కుల నాగేశ్వరరావు ఆ తోటలోకి కన్నతండ్రిని రానివ్వకుండా అడ్డుకుంటున్నాడు. తోటలో రెండు బోర్లు కూడా ఉన్నాయి. వృద్ధుడైన అర్జున్ ప్రస్తుతం రూ. 3 లక్షల వరకు అప్పుల్లో ఉన్నాడు. ఆ పామాయిల్ తోటను చూసుకుంటూ, పంట అమ్ముకొని అప్పులు తీర్చుకుందామనుకుంటే కొడుకులు రానివ్వడం లేదు. రాత్రి వేళల్లో జగదీష్, నాగేశ్వరరావులు వచ్చి దొంగతనంగా పామాయిల్ గెలలు నరుక్కొని వెళ్తున్నారు. పగలు తండ్రి అక్కడికి వెళ్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు.



**మనుమళ్లూ తండ్రుల బాటలోనే.. ప్రాణభయంలో వృద్ధుడు :**

కేవలం కొడుకులే కాకుండా జగదీష్, నాగేశ్వరరావుల కుమారులు (మనుమళ్లు) అయిన అజయ్, అభి అనే యువకులు కూడా తాత అని చూడకుండా, తోటలోకి వస్తే కొట్టి చంపేస్తామని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. వినాయకపురంలో ఉన్న ఒక స్థలం విషయంలో గతంలో పెద్దకొడుకు జగదీష్ తన కన్నతల్లిని మెడపై కొట్టినట్లు బాధితుడు తెలిపాడు. ఇప్పుడు ఆ స్థలం గొడవలో తనపై కరెంట్ వైర్లు వేసి చంపేస్తారేమోనని అర్జున్ వణికిపోతున్నాడు. మూడో కుమారుడు రాంబాబు తండ్రికి అండగా ఉండాలని ప్రయత్నించినప్పటికీ, మిగిలిన ఇద్దరు అన్నదమ్ములు అతనిపై పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఊరి చివర ఒంటరిగా వండుకు తింటున్న వృద్ధుడు, ఎప్పుడు వచ్చి కొడుకులు తన్నుతారో, చంపుతారో అని ప్రాణభయంతో బ్రతుకుతున్నాడు.

**అధికారుల చుట్టూ ప్రదక్షిణలు:**

న్యాయం కోసం వృద్ధుడు అర్జున్ మే 5, 2026న అశ్వారావుపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ స్పందించి, నిందితులను పిలిపించి మందలించారు. తోటలోకి వచ్చి బెదిరిస్తే రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, భార్య నాగమణి మరణించినందున ఆ భూమిని తన పేరిట మార్చాలని (మ్యుటేషన్ కోసం) ఎమ్మార్వో (తహసీల్దార్) కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా, ఆర్ఐని పంపి విచారణ జరిపిస్తామని తహసీల్దార్ తెలిపారు. కలెక్టర్కి కూడా ‘ప్రజావాణి’ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసి రశీదు పొందాడు. అధికారులు త్వరితగతిన స్పందించి, పట్టా మార్పిడి చేసి, తనకు రక్షణ కల్పించాలని వృద్ధుడు వేడుకుంటున్నాడు.

# హైబ్రిడ్ విధానంలో మహానాడు తొలి రోజు గ్రాండ్ సక్సెస్: చంద్రబాబు

### మహానాడు తొలిరోజు విజయవంతమైందన్న సీఎం చంద్రబాబు

**ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహణ.. వర్చువల్‌గా హాజరైన 7.50 లక్షల మంది కార్యకర్తలు**

**23 నెలల పాలనపై సమీక్ష, భవిష్యత్ లక్ష్యాల నిర్దేశం.. స్త్రీ శక్తి, యువగళం వంటి తీర్మానాలపై చర్చ**





తెలుగుదేశం పార్టీ మహానాడు తొలిరోజు కార్యక్రమం అత్యంత విజయవంతమైందని ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు తెలిపారు. ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించిన మహానాడుకు విశేష స్పందన లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తొలిరోజే సుమారు 7.50 లక్షల మంది వర్చువల్‌గా హాజరై పసుపు పండుగను జయప్రదం చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. ప్రతి ఏటా ఒకేచోట జరిగే మహానాడును ఈసారి 1,875 క్లస్టర్లకు విస్తరించామని చంద్రబాబు వివరించారు. రికార్డులు సృష్టించడం, వాటిని తిరిగి తిరగరాయడం టీడీపీకే సాధ్యమని మరోసారి నిరూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్త్రీ శక్తి, కార్యకర్తే అధినేత, యువగళం, పేదల సేవ వంటి కీలక తీర్మానాలపై చర్చించినట్లు తెలిపారు. మహానాడు వేదికగా తమ 23 నెలల పాలనను సమీక్షించుకున్నామని, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకున్నామని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. వర్చువల్ విధానంలోనూ ఇంత భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొనడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.





# ప్రజలే కేంద్రంగా...

# పారదర్శకతే ధ్యేయంగా సాగిన ప్రజాపాలన

## ప్రగతి ప్రణాళిక సమీక్షా సమావేశం

**నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు జారే ఈ సమావేశంలో మండల పరిధిలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శి,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిపాలనను సామాన్య ప్రజల చెంతకు చేర్చి, పారదర్శకమైన మరియు అవినీతి రహితమైన పాలన అందించడమే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువల నిర్వహణ, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టకుండా, ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని అధికారులను గట్టిగా హెచ్చరించారు,ఈ సమావేశంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న “అభయహస్తం - 6 గ్యారంటీల” పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న ‘మహాలక్ష్మి పథకం’ ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అలాగే ‘గృహ జ్యోతి’ కింద పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు తీరును మండలంలో సమీక్షించారు. వీటితో పాటు సొంత ఇల్లు లేని అర్హులైన పేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించే ‘ఇందిరమ్మ ఇండ్లు’ పథకం, వృద్ధులు మరియు వికలాంగులకు పింఛన్లు పెంచే ‘చేయూత’, రైతులకు పెట్టుబడి సాయం అందించే ‘రైతు భరోసా’ వంటి ప్రతిష్టాత్మక హామీల దరఖాస్తుల క్రోడీకరణను పరిశీలించారు. దళారీల ప్రమేయం లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా పాలన ద్వారా ఈ సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా చూడాలని, దమ్మపేట మండలాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపించడమే ఈ సమీక్షా సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు అధికారులుకు వివరించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రెడ్డి గ,ఎంఈఓ జగపతి రావు , సీడీపీవో హేమ సత్య మేడం, ఐతీ ఎస్కే షఫీక్ అహ్మద్, హౌసింగ్ ఏఈ రాము, మండల అధికారులు పాల్గొన్నారు.

## మైత్రీవనం చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహం.. నేడు ఆవిష్కరించనున్న సీఎం రేవంత్

**అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల హామీని నెరవేరుస్తున్న సీఎం**

**ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో 23 అడుగుల విగ్రహం నిర్మాణం**

**నేటి మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీ ట్రాఫిక్ ఆంక్షలు**



తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు భారీ కాంస్య విగ్రహం హైదరాబాద్ నగర నడిబొడ్డున కొలువుదీరింది. అమీర్‌పేటలోని మైత్రీవనం చౌరస్తాలో ఏర్పాటు చేసిన 23 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేడు (గురువారం) ఆవిష్కరించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఈ విగ్రహ ఏర్పాటులో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎన్టీఆర్ అభిమానుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ ఆయన ఈ విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయించారు. ఆంధ్రప్రదేశ్ శిల్పి డి.రాజ్‌కుమార్ ఉడయార్ రెండు నెలల పాటు శ్రమించి ఈ కాంస్య విగ్రహానికి రూపమిచ్చారు. విగ్రహావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ స్వయంగా పర్యవేక్షించారు.

**మైత్రీవనం పరిసరాల్లో ట్రాఫిక్ మళ్లింపు**

విగ్రహావిష్కరణ సభ నేపథ్యంలో మైత్రీవనం చుట్టుపక్కల ప్రాంతాల్లో నేటి మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. అమీర్‌పేట, సత్యం థియేటర్, ఎస్ఆర్ నగర్ నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలను వెంగళరావునగర్, కల్యాణ్‌నగర్ మీదుగా మళ్లిస్తారు. సత్యం థియేటర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌కు వెళ్లాలనుకునే వారు పంజాగుట్ట మీదుగా ప్రయాణించాలి. యూసుఫ్‌గూడ నుంచి మైత్రీవనం వైపు వచ్చే వాహనాలను కృష్ణకాంత్ పార్క్ వైపు, యూసుఫ్‌గూడ బస్తీ నుంచి వచ్చేవారిని వెంగళరావునగర్ వైపు మళ్లిస్తారు. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల బాహాబాహీ.. కిందపడిన ఫిరోజ్‌ఖాన్

**ప్రోటోకాల్ విషయంలో ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య ఘర్షణ**

**అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం**

**అడ్డుకునేందుకు ప్రయత్నించిన వీహెచ్‌ను నెట్టివేసే యత్నం**

**ఇది తమ ఫ్యామిలీ విషయమన్న ఫిరోజ్ ఖాన్**



కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ముందే నేతలు ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ ఘర్షణపడ్డారు. ఉస్మాన్ నెట్టివేయడంతో ఫిరోజ్ ఖాన్ కిందపడ్డారు. ప్రోటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వి. హనుమంతరావు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఆయనను కూడా నెట్టివేసేలా వారి తీరు ఉండటంతో మిగిలిన వారు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో అజారుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కుర్చీ విషయంలో చిన్న మిస్ అండర్‌స్టాండింగ్ వల్ల గొడవ జరిగిందని ఫిరోజ్ ఖాన్ తెలిపారు. మంత్రి పక్కన కూర్చోవాలని అందరూ అనుకున్నారని పేర్కొన్నారు. ఉస్మాన్ తనకు పెద్దన్నలాంటివాడని పేర్కొన్నారు. ఇది తమ కుటుంబ విషయమని స్పష్టం చేశారు.

## అరణ్య ఫామ్‌హౌస్‌కు బండి భగీరథ్‌ను తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్

**బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు**

**మొయినాబాద్ మండలంలోని ఫామ్‌హౌస్‌లో సీన్ రీకన్‌స్ట్రక్షన్**

**మూడు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి**



పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు కస్టడీకి తీసుకుని మొయినాబాద్ మండలంలోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఇప్పటికే పోలీసులు బండి భగీరథ్ నలుగురు స్నేహితులను ప్రశ్నించారు. బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. అరణ్య ఫామ్‌హౌస్‌లో తన కుమార్తెపై అఘాయిత్యం జరిగిందని బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తెను ఒత్తిడి చేసి మద్యం తాగించి, అనంతరం అనుచితంగా ప్రవర్తించినట్టు ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు బండి భగీరథ్‌ను కస్టడీకి తీసుకువెళ్లి, సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఈ నెల 16వ తేదీన అరెస్టైన బండి భగీరథ్ ప్రస్తుతం చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. మల్కాజ్‌గిరి కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతించిన నేపథ్యంలో పోలీసులు ఈరోజు ఉదయం చర్లపల్లి కేంద్ర కారాగారానికి చేరుకుని, అతడిని కస్టడీకి తీసుకున్నారు.



## హైదరాబాద్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన ఐటీ కారిడార్, కోకాపేట పరిసరాల్లో ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై ‘హైడ్రా’ ఉక్కుపాదం మోపింది. మార్కెట్‌లో ఎకరం రూ.150 కోట్లకు పైగా పలికే ఈ ప్రాంతాల్లో బడా రియల్టర్లు పక్కా ప్రణాళికతో సాగిస్తున్న భూదందాకు అడ్డుకట్ట వేసింది. నిన్న నగరం నలువైపులా ఏకకాలంలో భారీ ఆపరేషన్ నిర్వహించి, సుమారు రూ.4,117 కోట్ల విలువైన ప్రభుత్వ, చెరువు శిఖం భూములను స్వాధీనం చేసుకుంది. ఆక్రమణలను తొలగించి, ఆ భూముల చుట్టూ రక్షణ కంచెలను ఏర్పాటు చేసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కోకాపేటలో ప్రముఖ స్థిరాస్తి సంస్థలు సాగిస్తున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కొత్తచెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలోని 1.09 ఎకరాల భూమిని ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఆక్రమించుకుంది. ‘గోల్డ్‌ఫిష్ కాలనీ’ పేరుతో అక్కడ విల్లాలను నిర్మించడమే కాకుండా మిగిలిన చెరువు భాగాన్ని మట్టితో పూడ్చివేసి నివాసితుల కోసం లగ్జరీ గార్డెన్లు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు నిర్మించింది. స్థానికులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన హైడ్రా అధికారులు, అది చెరువు భూమి అని నిర్ధారించుకుని అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఇదే ప్రాంతంలోని పెద్దచెరువు పరిధిలో బహుళ అంతస్తుల భవనాల కోసం ఆక్రమించిన సుమారు 22 ఎకరాల స్థలాన్ని కూడా అధికారులు కాపాడారు. ఒక్క కోకాపేటలోనే స్వాధీనం చేసుకున్న భూముల విలువ రూ.3,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

**మ్యాప్ నుంచే చెరువును మాయం చేసే కుట్ర భగ్నం**

మరోవైపు శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లోని ఈదులకుంట చెరువును ఏకంగా మ్యాప్ నుంచే తొలగించేందుకు జరిగిన భారీ కుట్రను హైడ్రా భగ్నం చేసింది. తమ్మిడికుంట చెరువు నిండినప్పుడు వచ్చే వరద నీటి కాలువను కబ్జాదారులు దారి మళ్లించి, చెరువు ఎండిపోయేలా చేశారు. ఆ తర్వాత ఆ స్థలంలో భారీ ఆకాశహర్మ్యాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు కూడా విచారణలో ఉంది. హైడ్రా అధికారులు శాటిలైట్ చిత్రాలు, పాత ఎఫ్‌టీఎల్ రికార్డుల ఆధారంగా 6.50 ఎకరాల చెరువు స్థలాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ రూ.600 కోట్లు. దీనికి ఆనుకుని ఉన్న రూ.500 కోట్ల విలువైన 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అధికారులు కాపాడారు.

**రోడ్డు స్థలాన్నీ వదలని కబ్జాదారు**

భరత్‌నగర్-హఫీజ్‌పేట్ మార్గంలోనూ మరో కబ్జా వెలుగు చూసింది. రోడ్డు విస్తరణ కోసం జీహెచ్ఎంసీ భూసేకరణ చేసి, పరిహారం చెల్లించినప్పటికీ.. ఓ భూయజమాని 1700 గజాల స్థలాన్ని అప్పగించకుండా దానిపై కార్యాలయం, గోశాల నిర్మించాడు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో ఫిర్యాదులు అందాయి. స్పందించిన హైడ్రా అధికారులు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేసి రూ.17 కోట్ల విలువైన స్థలాన్ని రోడ్డు విస్తరణకు అప్పగించారు. ఈ మెగా ఆపరేషన్‌తో భూకబ్జాదారులకు ప్రభుత్వం స్పష్టమైన హెచ్చరికలు పంపినట్లయింది.



## వేసవి సెలవులు: తిరుమలకు పోటెత్తిన భక్తులు.. కంపార్ట్‌మెంట్లు ఫుల్

**బుధవారం శ్రీవారిని దర్శించుకున్న 89,403 మంది భక్తులు**

**హుండీ ద్వారా రూ. 4.99 కోట్ల ఆదాయం**

**సర్వదర్శనానికి 12 గంటల సమయం**

**కంపార్ట్‌మెంట్లు నిండి క్యూ లైన్లు బయటకు**

**తలనీలాలు సమర్పించిన 49,958 మంది భక్తులు**

తిరుమల శ్రీవారి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. వేసవి సెలవుల కారణంగా తిరుమలకు భక్తులు పోటెత్తడంతో రద్దీ కొనసాగుతోంది. నిన్న ఒక్కరోజే 89,403 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీవారి హుండీ ఆదాయం కూడా భారీగా నమోదైంది. ఒక్కరోజే రూ.4.99 కోట్లు కానుకల రూపంలో వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. వివిధ విభాగాల వారీగా టీటీడీ విడుదల చేసిన వివరాల ప్రకారం, బుధవారం 49,958 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. అదేవిధంగా, 4.22 లక్షల శ్రీవారి లడ్డూలను విక్రయించారు. తిరుమలకు వచ్చే భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాన్ని 2.52 లక్షల మంది స్వీకరించగా, 3,603 మందికి వైద్య సేవలు అందించారు. భక్తుల రద్దీ కారణంగా సర్వదర్శనం కోసం వేచి ఉండే సమయం గణనీయంగా ఉంది. టోకెన్లు లేని సర్వదర్శనం కోసం కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయాయి. దీంతో క్యూ లైన్లు బయట కృష్ణ తేజ గెస్ట్ హౌస్ వరకు విస్తరించాయి. సర్వదర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు.

## హైదరాబాద్ టెక్కీ ఇంట్లో దొంగతనం..

హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హౌసింగ్ సొసైటీలో ఓ టెక్కీకి విచిత్రమైన అనుభవం ఎదురైంది. తన ఇంట్లో దొంగతనం జరిగిందని ఫిర్యాదు చేస్తే, దానికి పరిష్కారం చూపాల్సింది పోయి, తనపైనే సొసైటీ నిర్వాహకులు ఆగ్రహం వ్యక్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్‌కు చెందిన శ్రవణ్ వెంకటరామన్ అనే టెక్కీ నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లో చోరీ జరిగింది. దీనిపై ఆయన రెసిడెంట్స్ వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేసి, దర్యాప్తు కోసం సీసీటీవీ ఫుటేజ్ కావాలని కోరారు. అయితే, అప్పుడే ఆసక్తికర విషయం బయటపడింది. సొసైటీలోని సెక్యూరిటీ కెమెరాలు పనిచేయడం లేదని, ఈ విషయం తమకు కూడా ఇప్పుడే తెలిసిందని మేనేజర్ సమాధానమిచ్చారు. దీంతో అప్రమత్తమైన శ్రవణ్, భద్రతా లోపం గురించి నివాసితులను హెచ్చరిస్తూ, రక్షణ కోసం సొంతంగా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రూప్‌లో సూచించారు.

# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు.ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా



వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకుల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు. 10 ఏళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా? ఉద్యోగుల్లో మళ్లీ కరోనా టైమ్‌లోని టెన్షన్, నిర్మలా సీతారామన్‌కు లేఖ!

బ్రతికున్నప్పుడు అప్పులు.. చనిపోయాక కోటీశ్వరుడు.. మైఖేల్ జాక్సన్ చివరి రోజులు నరకం.. ఇప్పుడు ఆయన ఆస్తిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసా? 'మిర్చీ' సినిమా విలన్ గుర్తున్నాడా?.. ఆయన భార్య తెలుగులో తోపు హీరోయిన్.. పవన్ కళ్యాణ్‌తో డిజాస్టర్ సినిమా చేసింది..! బంగారంపై గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఎగిరి గంతేసే భారీ శుభవార్త.. ఏటీఎంకు వెళ్లి 20 నిమిషాల్లోనే అకౌంట్‌లోకి డబ్బులు పొందండి! అంతే కాదు ఈ ఇటుకల తయారీలో వాడే పదార్థాల వల్ల ఇల్లు వేసవిలో చల్లగా ఉంటుంది. పర్యావరణ హితం వీటిని కాల్చాల్సిన అవసరం ఉండదు (ఎఅస్త్రష్ట్ర-జూతీవంంబతీవ ఎశీఎజూతీవంంఅశీఅ). కాబట్టి కాలుష్యం ఉండదు. అయితే గమనించవలసిన జాగ్రత్తలు ఏమిటంటే నిపుణులైన మేస్త్రీలు ఈ ఇటుకలతో ఇల్లు కట్టడం కొంచెం భిన్నంగా ఉంటుంది. కాబట్టి దీనిపై అవగాహన ఉన్న మేస్త్రీలనే ఎంచుకోవాలి.నాణ్యత పరీక్ష ఇటుకలు కొనేటప్పుడు అవి సరిగ్గా లాక్ అవుతున్నాయా లేదా వాటి గట్టిదనాన్ని (శ్రీతీవఅస్త్రీష్ట్ర) సరిచూసుకోవాలి. మీరు ఒక అంతస్తు కంటే ఎక్కువ కట్టాలనుకుంటే తప్పనిసరిగా పిల్లర్లు బీమ్స్ (ఖీతీఋఎవఎ శ్రీతీబఙ్బతీవ) వేయడం సురక్షితం అంటున్నారు అనంతపురం జిల్లాకు చెందిన తాపీ మేస్త్రి నాగేష్. ఇంటర్ లాక్ ఇటుకలతో ఇల్లు కట్టాలనుకునే వారికి ఏదైనా సందేహం, నాణ్యత ప్రమాణాల గురించి తెలుసుకోవాలని అనిపిస్తే తన ఫోన్ నంబర్ 8008790261కి కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా మరింత చదవండి

## మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్‌ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్. జిఈఎం ద్వారా డిజిటల్ కొనుగోళ్లు పెరగడంతో పారదర్శకత పెరిగింది.

## రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం వంటి ప్రధాన నగరాలకు వెళ్లే సర్వీసులు ఉన్నాయి.

## ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!




మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ౡవతీంశీఅఖ్రీ ాశ్ఖఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్షి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు




లోన్ పొందొచ్చో మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**


ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ువఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి. సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరింత ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుంది.

## అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?

బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వరా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం



భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ధమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వైనం వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇవాళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న అప్‌డేట్స్,



# కొత్త కథకు గ్రీన్ సిగ్నల్?

ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన అగ్రహీరో విజయ్ దేవరకొండ.. నిదానంగా మళ్లీ కెరీర్‌పై దృష్టి సారించారు. ప్రస్తుతం ఆయన చేతిలో రెండు సినిమాలున్నాయి. వాటిలో ఒకటి రాహుల్ సంకృత్యాన్ 'రణబాలి' కాగా, రెండోది రవికిరణ్ కోలా 'రౌడీ జనార్దన'. ప్రస్తుతం ఈ రెండు సినిమాలూ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పుడు తాజాగా విజయ్ మరో సినిమాకు సంతకం చేసినట్టు తెలుస్తోంది. నానితో 'హాయ్ నాన్న' వంటి ఎమోషనల్ లవ్‌స్టోరీని తెరకెక్కించిన శౌర్యువ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారట. నిజానికి 'హాయ్ నాన్న' తర్వాత ఎన్టీఆర్ కోసం ఓ కథ రాసుకున్నాడు శౌర్యువ్. తారక్‌కు ఉన్న కమిట్‌మెంట్స్ వల్ల అది వర్కవుట్ కాలేదు. ఇప్పుడు అదే కథను విజయ్‌కు వినిపించాడని, విజయ్‌కు కూడా కథ నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. 'హాయ్ నాన్న' వంటి క్లాస్ మూవీతో ప్రేక్షక హృదయాలను టచ్ చేసిన శౌర్యవ్.. ఈసారి మాత్రం భారీ యాక్షన్ స్క్రిప్ట్‌నే సిద్ధం చేశాడట. ప్రతిష్టాత్మక కెవిఎన్ ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనున్నదని సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానున్నది.



# జన నాయగన్
## సెన్సార్ మళ్లీ వాయిదా

తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ నటిస్తున్న భారీ చిత్రం "జన నాయగన్" పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే, మమితా బైజు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ముఖ్యంగా ఇది విజయ్ కెరీర్‌లో చివరి సినిమా అని ప్రకటించిన తర్వాత ఈ చిత్రంపై మరింత ఆసక్తి పెరిగింది. తమిళంలో "జన నాయగన్"గా వస్తున్న ఈ చిత్రాన్ని తెలుగులో "జన నాయకుడు" పేరుతో విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. అయితే అనేక అడ్డంకులు వలన ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుంది. అసలు ఈ సినిమా ఈ ఏడాది జనవరిలోనే విడుదల కావాల్సి ఉంది. కానీ కొన్ని సెన్సార్ సమస్యల కారణంగా విడుదల వాయిదా పడింది. అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఎదురుచూస్తుండగా ఇప్పుడు మరోసారి ఈ సినిమాకు అడ్డంకి ఏర్పడినట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, సినిమా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండగా రివ్యూ కమిటీకి సంబంధించిన సెన్సార్ యూనిట్‌లో ఒక సభ్యుడి ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో సెన్సార్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలుస్తోంది. దీంతో మరోసారి ఈ సినిమా సెన్సార్ వాయిదా పడినట్టు సమాచారం. ఇలా విజయ్ చివరి సినిమాగా వస్తున్న "జన నాయగన్"కు వరుస అడ్డంకులు ఎదురవడం అభిమానుల్లో నిరాశ కలిగిస్తోంది. ఇప్పటికే విడుదల వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు సెన్సార్ పూర్తి చేసుకుని ప్రేక్షకుల ముందుకు వస్తుందో అన్న ఆసక్తి ఇప్పుడు సినీ వర్గాల్లో నెలకొంది. మరోవైపు ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన కంపోజ్ చేసిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ భావిస్తోంది. భారీ నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నాయి. విజయ్ కెరీర్‌లో చివరి సినిమాగా తెరకెక్కుతున్నందున "జన నాయగన్"పై అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. మరి వరుస అడ్డంకులను దాటుకుని ఈ సినిమా ఎప్పుడు విడుదల అవుతుందో చూడాలి.

దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'చీదీఖ 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల కానుంది.

# సల్మాన్‌ఖాన్‌కి జోడీగా ?





## మ్యాడ్ దర్శకునితో
# తెలుగు సినిమా?

తెలుగువారికి బాగా చేరువైన హీరో కార్తీ. అందుకే తెలుగు రాష్ట్రాల్లో ఆయన సినిమా అంటే మంచి గిరాకీ. ఇప్పటికే 'ఊపిరి'తో నేరుగా తెలుగులో ఓ సారి నటించారు కార్తి. ఇప్పుడు రెండోసారి నటించేందుకు సిద్ధమవుతున్నారు. 'మ్యాడ్' ఫ్రాంచైజీ దర్శకుడు కల్యాణ్‌శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని తెలుస్తున్నది. ఇటీవలే కార్తీకి కల్యాణ్‌శంకర్ కథ వినిపించారట. కార్తీకి కూడా కథ బాగా నచ్చిందట. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తారని వినికిడి. ఇదిలావుంటే.. గతంలో హీరో రవితేజకు కల్యాణ్‌శంకర్ ఓ కథ వినిపించారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. ఇప్పుడు కార్తీకి వినిపించింది కూడా అదే కథ అని ఇన్‌సైడ్ టాక్. వందకోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా నిర్మిస్తారట.

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com